భారత

ఋషిపీఠం

భారతీయ మానస పత్రిక

బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మగారి
సంపాదకత్వంలో

సంపుటి: 9 ✦ సంచిక: 5 ✦ 76 పేజీలు జూన్-2022 ✦ వెల: రూ.35/-

శ్రీ శుభకృత్-జ్యేష్ఠం

చందాను చెల్లించడానికి ప్రక్కన ఉన్న క్యూఆర్ కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి

©

శ్రేష్ఠమైన జ్యేష్ఠం

విషయసూచిక

ప్రత్యేక రచనలు

గౌరీశంకర కల్యాణ వైభవం	-08
బృందావన యోగులు	-14
అసలైన ఆశ్రయం	-20
సకల శ్రేయోదాయకం-జ్యేష్ఠాభిషేకం	-22
Dualism-Spl.Dualism and Non Dualism	-24
వటసావిత్రీ వ్రతం	-26
విస్తృత సందేశాలు సంస్కృత న్యాయాలు	-28
స్వాతంత్ర్య సమరంలో వీరవనితలు	-30
ప్రకటింపబడిన పరమేశ్వరుడు	-32
ఆచారాలు-అభీష్టసిద్ధులు	-36
శివపదం పాటలపోటీ విజేతలు	-41
అపర ఆదిశంకరులు శ్రీ బెల్లంకొండ రామరాయ కవీంద్రులు	-44
సాక్షిగా హనుమంతుడు	-54
రెండు శిక్షలు	-58
ఛత్రపతికి మార్గదర్శి...	-60
జగమంతా శివపదం	-68

ధారావాహికలు

పంచభూతలింగ మహిమ-తత్త్వం	-14
వేదాంగ పరిచయమ్	-42

శీర్షికలు

విశ్వవేదికపై హిందూ ధర్మం	-13
మన పుణ్యక్షేత్రాలు	-16
బాలశిక్ష	-34
సనాతన జాతీయ ప్రస్థానం	-38
జ్యేష్ఠమాస పంచాంగం	-47
మాసఫలాలు	-48
ఈ నెల విశేషాలు	-50
భావగీతికలు	-55
జిజ్ఞాస	-56
ఆరోగ్యపీఠం	-63
త్యాగరాజ వైభవం	-67
శివపదం	-73
ఋషివాక్యాలు	-74

ఋషిపీఠం భారతీయ మానస పత్రికలో ప్రచురింపబడిన రచనలలోని భావములు ఆయా రచయితలవేనని పాఠకులు గమనించ మనవి. వాటికి, సంపాదక వర్గంగాని, యాజమాన్యం గాని బాధ్యత వహించదు.

ఋషిపీఠం చారిటబుల్ ట్రస్ట్

చైర్మన్ మరియు మేనేజింగ్ ట్రస్టీ:

సామవేదం షణ్ముఖ శర్మ

ట్రస్టీ: మారేపల్లి సూర్యనారాయణ

ఎగ్జిక్యూటివ్ కమిటీ: జె.వి. రావు
డా.వి.ఆంజనేయ శాస్త్రి
రాధాకృష్ణ శేషప్ప
డా.టి.వి.నారాయణ రావు
కె.భాస్కర రమణ మూర్తి
డి.వి.పున్నయ్య శర్మ
మల్లాది వి.ఆర్.ఎస్.ప్రసాద్
పి.మురళీ కృష్ణ
సూరి శ్రీవిలాస్
బులుసు హనుమంతరావు
బి.అమరనాథ శాస్త్రి
కె.వేణుగోపాల్
ఎమ్.సిద్ధారెడ్డి
జి.ఆర్.కె. శాస్త్రి
ఎస్.వి.ఎస్.ఎన్. శర్మ

ఆడిటర్స్ : డి.వి.రమణారావు అండ్ కంపెనీ, హైదరాబాద్

రిజిస్టర్డ్ ఆఫీస్ : ఋషిపీఠం చారిటబుల్ ట్రస్ట్
శ్రీలలితాధామం,ప్లాట్ నెం.299/300,
ఫేస్‌నెం.1, సాకేత్ కాలని,
ఇ.సి.ఐ.ఎల్ పోస్ట్, సికింద్రాబాద్- 62.
ఫోన్ నెం. 9397132550.

ఋషిపీఠం ప్రచురణలు, ధ్వని ముద్రణలు లభించు చోట్లు

గుంటూరు : ఎన్.వెంకటరమణ
శ్యామలానగర్, 3వ లైను, గుంటూరు
ఫో:9246488975

హైదరాబాద్ : గోటేటి కళ్యాణ వేదిక,
ఎల్.బి.నగర్, హైదరాబాద్.
040-24227237
సాయిగణేశ్ బుక్‌హౌస్, 9949660465

తిరుపతి/కాళహస్తి : శ్రీమతి వనం శశికళ
ఫోన్:7659927777

అపర ఆదిశంకరులు
శ్రీ బెల్లంకొండ రామరాయ కవీంద్రులు

డా॥ కె.నారాయణమూర్తి, 7671909759

తెలుగు రాష్ట్రాల పాండిత్య లోకంలో శ్రీ బెల్లంకొండ రామరాయ కవీంద్రులు గురించి తెలియనివారు బహుకొద్దిమంది. వీరు వివేకానందులు, అరబిందులు, శ్రీ రామకృష్ణ గురుదేవులు, శ్రీ రమణ మహర్షులు.... వంటి బ్రహ్మర్షులకు సమకాలికులు. బ్రహ్మశ్రీ తాడేపల్లి రాఘవనారాయణశాస్త్రిగారు(చందోలుశాస్త్రి), కంచి పరమాచార్య చంద్రశేఖరసరస్వతీస్వామివారు(వీరి కన్నా వయస్సులో చిన్నవారు), కొప్పరపు కవులు, తిరుపతి వేంకట కవులు... వీరి కాలం వారే.

హయగ్రీవుడు శ్రీరామరాయ కవీంద్రులలో ప్రవేశించడం వలన వీరిని హయగ్రీవ అవతారంగా కూడా పలువురు వేదాంతులు, మఠాధిపతులు, సంస్కృతాంధ్ర పండితులు పూజిస్తారు.

జననం-బాల్యం

శ్రీ రామారావు(27.12.1875-27.10.1914)పమిడిపాడు గ్రామం(నరసారావుపేట తాలూకా, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.) మోహనరావు-హనుమాంబ దంపతులకు జన్మించారు. ఆధ్యాత్మికంగా విశిష్టాద్వైతానుసరణీయులు. అనుసరించేవారు. ఈ కుటుంబీకులు గొప్ప అగ్రహారికులు, ధనిక కుటుంబానికి చెందిన వారైనా దైవం, దానం, ధర్మం వీడనివారు, నిత్య దైవారాధకులు, అగ్నిహోత్రీకులు.

రామారావుగారు ఏడు సంవత్సరాల ప్రాయంలో ఉండగా వీరి తండ్రిగారు కాలం చేశారు. వీరు గ్రామ పాఠశాలలో విద్యనభ్యసించి, పైచదువులకు గుంటూరు వెళ్ళి అక్కడ ఆంగ్లమాధ్యమంలో చేరిన అనేకసార్లు అనారోగ్యంపాలు అవుతుండడంతో చదువు సాగక తిరిగి స్వగ్రామానికి వచ్చేశారు.

విద్యాభ్యాసం

అప్పటి నుండి వీరి విద్యాభ్యాసం అంతా ఇంటిపట్టునే సాగింది. శ్రీయుతులు శంకరమంచి లక్ష్మినారాయణ శాస్త్రి, శంకరమంచి సీతారామయ్య, పురిఘట్ల రామశాస్త్రి, భాగవతుల హరిశాస్త్రి, పురిఘట్ల సుబ్రహ్మణ్య శాస్త్రిగార్ల వద్ద ఉపనిషత్తులు, నమకచమకం, వేదాలు మనోభాష్యం, వ్యాకరణం, తర్కం, మనోరమ, శబ్దేన్దుశేఖరము, పతంజలి భాష్యము, సిద్ధాంత కౌముది, సంధిపంచకం వంటి ప్రామాణిక పాఠాలు నేర్చారు. ఒకానొక సందర్భంలో వీరి అధ్యాపకులైన పురిఘట్ల రామశాస్త్రి,

పురిఘట్ల సుబ్రహ్మణ్య శాస్త్రి గారలు కొన్ని గృహావసరాల వల్ల స్వగ్రామాలకు వెళ్ళిన సమయంలో రామరాయకవికి బోధించడానికి తెచ్చిన పాఠ్యపుస్తకాలను వారి వద్దనే ఉంచి వెళ్ళారు. వారు తిరిగి వచ్చే లోపల రామరాయకవి అవి పూర్తిగా చదివి తనకు అర్థమైన రీతిలో వాటికి టీకా, తాత్పర్య సహిత వ్యాఖ్యానం వ్రాశారు. గురువులు తిరిగి వచ్చాక అవి చదివి తమ నుండి రామరాయకవి నేర్చుకొనిన దానికన్నా రామరాయకవి స్వకపోలం నుంచి వెలువడిన వ్యాకరణ ధారలు వారిని ముగ్ధులను చేసి ఆపై వారు రామరాయకవికి బోధన చేయ సాహసించలేదు. సిద్ధాంత కౌముదిపై తను రాసిన తొలి వ్యాకరణ రచనకు 'శరద్రాత్రి' అని, మరొక దానికి 'కువలయానందము' అని నామకరణం చేశారు.

నిత్యనైమిత్తికాలు - ఆధ్యాత్మిక సాధన

రామారావుగారు ఉపనయనాది పర్యంతం శ్రీవైష్ణవారాధన చేసేవారు. వారుండే పమిడిపాడులో బ్రాహ్మీముహూర్తాన నిద్రలేచి యోగాభ్యాసములు నిర్వర్తించి, ఊరి వెలుపలనున్న శేషబావి వద్ద స్నానము చేసి, గొంతు వరకు నీళ్ళలో నిల్చుని వేయి గాయత్రీ జపం, బ్రహ్మయజ్ఞము చేసి ఇంటికి వచ్చి విద్యార్థులకు పాఠములు చెప్పేవారు. మరల గాయత్రీ మంత్రము వేయిసార్లు జపించి,

మధ్యాహ్నవేళకు తన విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసేవారు. అనంతరం వారు తమ గ్రామంలోని శ్రీరమావల్లభరాయల వైష్ణవాలయానికి వెళ్ళి ధ్యానముద్రలో కూర్చుని శ్రీ రమావల్లభుడిని ధ్యానించేవారు. దేవాలయంలో ఒక తులసి వనాన్ని ఏర్పరచి, దాని మధ్యనే ఒక ఆసనంపై కూర్చుని ఆ మహావిష్ణువును లక్ష్మీదేవితోసహా ధ్యానించటం వలన కాబోలు కొంతకాలానికి వీరికి నిద్రలో శ్రీ హయగ్రీవ దర్శనం జరిగింది.

హయగ్రీవ దర్శనం

హయగ్రీవ దర్శనం జరిగినప్పుడు ఆయన వయస్సు 14 సం॥లు ఉంటాయి. హయగ్రీవులు కలలో మంత్రముపదేశించడమే గాక ఆ మంత్రానికి సంబంధించిన యంత్రాన్ని ఒక దానిని గతంలో తాను రత్నమాచార్యుడనే దమ్మాలపాడు గ్రామస్థులకు ఇచ్చానని, రామారావు ఆ గృహస్థు వద్దకు వెళ్ళి తాను చెప్పినట్టుగా తెలిపి ఆ యంత్రమును తీసుకుని దానిని పూజించమని చెప్పి అంతర్ధానమయినాడు. మెలకువ రాగానే రామారావుగారు దమ్మాలపాడు వెళ్ళి రత్నమాచార్యులను కలిసి, కలలో జరిగిన హయగ్రీవ దర్శనం, తదనుసారంగా తను అక్కడికి ఎలా రావలసివచ్చిందో వివరంగా తెలిపారు. రామారావు గారి కృషి ఫలించి ఆ యంత్రం రత్నమాచారి గారు వారికి బహూకరించారు. అప్పట్నించి రామారావు గారి చింతన, ధ్యానం అన్నీ శ్రీ హయగ్రీవుడే. ఈ ప్రాయంలోనే రామారావు గారు **నైషధము, మురారీ** అను కఠిన సంస్కృత గ్రంథములను పఠించి స్వయముగా వ్యాఖ్యానం చెప్పేవారు. తన 17వ యేట వల్లభారాయస్తవము, 18 మంజరులు ఉన్న సముద్రమథనము అనే చంపూకావ్యాన్ని రచించారు. వారికి 19వ ఏట వివాహం జరిగింది. నరసరావుపేట ఆ చుట్టుప్రక్కల అష్టావధాన, శతావధాన కార్యక్రమాలు చేసేవారు.



విశిష్టాద్వైతం-అద్వైతం

రామారావుగారు విశిష్టా ద్వైతమును పాటించేవారు. ఈ మతమును అనుసరించేవారు తమ శరీరముపై శంఖు, చక్ర ముద్రలు వేయించుకుంటారు, మూడు నామాలు(ఊర్ధ్వపుండ్రాలు) నిలువుగా పెట్టుకొంటారు. ఒకసారి శ్రీరామానుజ మతాచార్యుడు పీఠాధిపతి అయిన శ్రీమాన్ త్రిదండి ప్రతివాద భయంకర రంగాచార్య మహాస్వామి వీరి గ్రామం దర్శించారు. రామారావు గారి స్వగృహమున విడిది చేసి, విశిష్టాద్వైత ప్రతిష్టానము గురించి గ్రామంలో ప్రసంగించేవారు. రామారావు గారు నిత్యం స్వామివారికి నమస్కరించే వారే తప్ప విశిష్టాద్వైత సిద్ధాంతమునకు, ఆచరణకు విరుద్ధమైన సాష్టాంగ నమస్కారం చేయలేదు. దీనిని గమనించిన మహాస్వామి ఒకనాడు రామారావు గారిని పిలిచి చక్రాంకితములకు సిద్ధము కావలెనని ఆజ్ఞాపించారు.

రామారావుగారు - "ఇది తనకు ఎంత మాత్రం అవసరం లేదని, ఇతరులకు మాత్రమే అవసరమని అందువలన తాను చక్రాంకితములం చేయించుకో"నని తెలిపారు. కోపించిన మహాస్వామి రామారావు గారితో వాదనకు దిగి చివరకు రామారావు వాదంలో బలం గ్రహించి, నిష్క్రమించారు.

తరువాత రామారావు గారు తన పేరును రామరాయలుగా మార్చుకోవడమే గాక, ఊర్ధ్వపుండ్రములు ధరించటం మానేశారు. తిలకధారణ చేసేవారు. పూర్తిగా స్మార్తానికి మారిపోయారు.

ఈ ఘటన జరగక పూర్వమే శ్రీరామానుజుల విశిష్టాద్వైత రచనలు కొన్ని చదివి ఉన్నారు. వారికి ఆ రచనల్లో ఎన్నో లోపాలు - రామానుజులు వ్రాసిన శ్రీభాష్యం, గీతా భాష్యంలో ఆదిశంకరుని అద్వైతాన్ని ఖండిస్తూ, ఆదిశంకరులను దూషిస్తూ శ్రీరామానుజులు రాసినవి, తర్వాత విద్యారణ్యస్వామి రాసినవి పోల్చి చూస్తే... ఈ మొత్తం రచనలన్నీ లోపభూయిష్ఠంగా

ఉన్నట్లు గ్రహించి వాటిని ఒకొక్కటిగా ఖండిస్తూ చాలా విస్తృతంగా తన రచనలు కావించారు.

అందులో 'అపర ఆదిశంకరుడు'గా ఘనకీర్తి సాధించిపెట్టినవి – శంకరాశంకరభాష్య విమర్శ, భగవద్గీత భాష్యార్క ప్రకాశిక, సిద్ధాంత సింధు, కృష్ణోద్ధవ సంవాదవ్యాఖ్య, అద్వైతవిజయః, వేదాంత సంగ్రహః, అద్వైతాన్యమత ఖండనం మొదలైనవి. రామరాయకవి ఖండించిన పద్ధతి చాలా శాస్త్రీయమై, లోతుగా ఉండటమే కాక విస్తృతాధ్యయనంపై నిలిచి ఉంటుంది. ముఖ్యంగా రామరాయలు శ్రుతులు, వ్యాకరణం ఆధారంగా రామానుజులు, శ్రుతసేనులు, సుదర్శనాచార్యుల విశిష్టాద్వైత వివరణలు ఎంత తప్పుడు వ్యాఖ్యానాలో సోదాహరణంగా వివరిస్తారు.

రామరాయ కవి కేవలం 39 సం॥లు మాత్రమే జీవించిన స్వల్ప కాలంలోనే దాదాపు 148 రచనలు చేసిన 45 మాత్రమే మిగిలాయి. వాటన్నిటినీ వర్గీకరించి చాలా సూక్ష్మంగా ఒక్కో వర్గం లేదా రచన గురించి తెలుగులో చక్కగా వివరించిన మహా పండితులు ఎందరో ఉన్నారు. ఆచార్య రాములు, ఆచార్య బాలసుబ్రహ్మణ్యం, ఆచార్య రేవతి వంటి వారు రామరాయకవి రచనల్లోని వేదాంత సంగ్రహం, చంపూ కావ్యాలపై పరిశోధనలు చేశారు. అంతకు పూర్వం ఆచార్యులు శ్రీ కె.యస్.ఆర్. దత్త గారు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి బెల్లంకొండ రామరాయ కవి రచనలపై పరిశోధనలు చేసి తొలి డాక్టరేట్ పొందారు.

రామరాయకవిగారి గురించి ఇక్కడ తెలియపరచిన విషయాలు చాలా తక్కువ. సముద్రపులోతులున్న ఆయన జీవితం, బహుముఖ ప్రజ్ఞ, ఆంధ్రం, సంస్కృతాల్లో వారి పాండితీ ప్రకర్ష, రచనల వైశిష్టం చెప్పాలంటే పెద్ద గ్రంథం అవుతుంది.

స్వామి వారి విస్తృత వ్యాఖ్యానం, విజ్ఞానం పుస్తకాలపై ఆధారపడినవి కావు. కేవలం బ్రహ్మజ్ఞాన ఫలితమే శ్రీ హయగ్రీవులవారు ఆయనలో ప్రవేశించటం వలననే జరిగింది; అందువలననే ఆయన హయగ్రీవుడు అయ్యాడు.

రామరాయకవి దేవాలయం

శ్రీ బెల్లంకొండ రామరాయ కవీంద్రుల వారసులు ఆయన పేరిట ఒక ట్రస్టు నెలకొల్పి ఈ ఋషిపుంగవుని ఇంటిని రామరాయ కవి దేవాలయంగా మార్చారు.

ఇందులో శృంగేరీ పీఠాధిపతి హస్తముల మీదుగా స్వామివారి విగ్రహం ప్రతిష్ఠాపన జరిగింది. అక్కడ స్వామి వారిని హయగ్రీవావతారంగా పూజిస్తారు. అర్చిస్తారు. అన్ని పండుగలు, విశేష దినములలో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాధన చేసే భక్తుల కోసం ఇక్కడ ఒక వసతి గృహం నిర్మించారు. నలుగురు వ్యక్తులు ఉండవచ్చు. దినుసులు తెచ్చుకుంటే – వంట సామాగ్రి అంతా ఉంది. పమిడిపాడు నరసారావుపేటకు పది కిలోమీటర్లు ఉంటుంది. అన్నిరకముల రవాణా అందుబాటులో ఉంటుంది. స్వామి దర్శనానికి వచ్చేవారు వేయి సంవత్సరముల క్రితం నిర్మించిన రమావల్లభరాయలు వారి దేవాలయాన్ని కూడ దర్శించవచ్చు.